
తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
మంగళవారం
18 నవంబర్ 2025
Follow :





# ఎస్పీతో ఫోన్‌లో ముఖాముఖి

## బాధితుల సమస్యకు సత్వర పరిష్కారం

- 26 ఫిర్యాదుల నమోదు
- ప్రజల వెసులుబాటు కోసమే డయల్ యువర్ ఎస్‌పి కార్యక్రమం
- జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి

**వికారాబాద్ జిల్లా బ్యూరో నవంబర్ 17 (జనం సాక్షి ):** ఎస్పీతో నేరుగా మాట్లాడడానికి డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమం ప్రారంభించినట్లు వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. వికారాబాద్ జిల్లా ప్రజలకు మరింత చేరువయ్యేందుకు, వారి సమస్యలను తక్షణమే పరిష్కరించే లక్ష్యంతో, జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి ఈ రోజు 'డైల్ యువర్ ఎస్పీ' కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ప్రారంభించిన మొదటి రోజే ఈ కార్యక్రమానికి అద్భుతమైన స్పందన లభించింది. వివిధ పోలీస్ స్టేషన్ల పరిధి నుండి మొత్తం 26 కాల్స్ వచ్చాయి.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదుల్లో మహిళల భద్రతకు సంబంధించిన సమస్యలు, మాడిఫైడ్ సైలెన్సర్లతో కూడిన వాహనాల ద్వారా ఇబ్బందులు,అక్రమ ఇసుక రవాణా, అక్రమ ఎర్రమట్టి రవాణాకు సంబంధించిన ఫిర్యాదులు. భార్యాభర్తల మధ్య గొడవలు, వ్యక్తిగత సమస్యలు, పొలాలలోకి అక్రమంగా ప్రవేశించడం, మండల కేంద్రాలలో ట్రాఫిక్ సమస్యలు మొదలగు అంశాలపై ఫిర్యాదులు నమోదయ్యాయి."ప్రజలు తమ ఫిర్యాదులను నమోదు చేయడానికి సుదూర ప్రాంతాల నుండి జిల్లా పోలీస్ కార్యాలయానికి రావాల్సిన అవసరం లేకుండా, ఫోన్ ద్వారానే అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది," అని తెలిపారు.ప్రతి సోమవారం, ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు జిల్లా ఎస్పీ స్వయంగా ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు అందుబాటులో ఉంటారు. జిల్లా ఎస్పీని సంప్రదించడానికి 08416 255601 నెంబర్ కు సంప్రదించాలని, జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, తమ సమస్యలను నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఇట్టి విషయాలపైనా తక్షణమే చర్యలు తీసుకొని, ప్రజలకు మెరుగైన సేవలందించడానికి పోలీస్ శాఖ సిద్ధంగా ఉందని ఎస్పీ హామీ ఇచ్చారు.ఇట్టి కార్యక్రమం లో జిల్లా అదనపు ఎస్పీ . రాములు నాయక్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## మంత్రిని కలిసిన తుమ్మలూరు గ్రామ యువకులు

**మహేశ్వరం, నవంబర్ 17 (జనం సాక్షి):** మహేశ్వరం మండలంలోని తుమ్మలూరు గ్రామంలో పెండింగ్‌లో ఉన్న రోడ్డు నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని తుమ్మలూరు గ్రామ యువకులు సోమవారం రోడ్డు,భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని, ఆర్బీ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ విషయంపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ... పెండింగ్‌లో ఉన్న తుమ్మలూరు రోడ్డు పనులను తక్షణమే పూర్తి చేయాలని అధికారు లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కటికల యాదగిరి, సందీప్ రెడ్డి, శ్రీకాంత్, కార్తీక్ రెడ్డి పాల్గొన్నారు.

# ఉచిత చేప పిల్లల పంపిణీ ఎంతో మేలు

### కోట్ పల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎస్ నారాయణ రెడ్డి

పెద్దేముల్ నవంబర్ 17(జనం సాక్షి) మత్స్యకారులకు ఉచిత చేప పిల్లల పంపిణీ ఎంతో మేలు చేస్తుందని, వారి సంక్షేమం కోసమే వారికి ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని కోట్ పల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సాయిని నారాయణరెడ్డి అన్నారు. సోమవారం పెద్దేముల్ మండలం మంబాపూర్ గ్రామంలోని రైతు వేదికలో పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి మాట్లాడుతూ..ఈ ఏడాదికి గాను పెద్దేముల్ మండలంలోని వివిధ గ్రామాలు సంబంధించిన 63,చెరువులకు గాను,ఆరు లక్షల 20,వేల చేప పిల్లలు వచ్చాయని తెలిపారు. అలాగే మంబాపూర్ చెరువులో 79,000 వేల,చేప పిల్లలు వదలడం జరిగిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మత్స్యసహకారా సంఘాలకు ప్రభుత్వం ఉపాధి కల్పించడం సంతోషంకరమని తెలిపారు, రాష్ట్రంలో ప్రతి వర్గానికి న్యాయం చేసే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. మురళీధర్ ఫిషరీస్ ఇంచార్జ్ మత్స్య



సహకార సంఘం జిల్లా డైరెక్టర్ టీ నర్సింలు,గోపాలకృష్ణ టెంపుల్ చైర్మన్ ముద్దిని రాములు. ఇందర్ బందప్ప శ్రీనివాస్. అంజిలప్ప.చాపల వెంకటయ్య.కూరాటి బాలప్ప.వివిధ గ్రామపంచాయతీ కార్యదర్శులు,తదితరులు పాల్గొన్నారు



**ఘనంగా చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి రామ్మోహన్ జన్మదిన వేడుకలు కార్యకర్తలు అభిమానుల మధ్య ఘనంగా జరిగాయి. జన్మదిన వేడుకలలో సందర్భంగా ఫీర్జాదిగూడ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాశం రాజు యాదవ్ లతోపాటు పలువురు పాల్గొని బొంతు శ్రీదేవికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.**

# సౌదీలో ఘోర రోడ్డు ప్రమాదం

- 18 మంది హైదరాబాద్ ఉమ్రా యాత్రికుల దుర్మరణం
- డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి దిగ్భ్రాంతి
- మృతుల కుటుంబ సభ్యులకు ఫోన్‌లో పరామర్శ



**హైదరాబాద్, నవంబర్ 17 (జనంసాక్షి) :** సౌదీ అరేబియాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో హైదరాబాద్ విద్యానగర్‌కు చెందిన 18 మంది ఉమ్రా యాత్రికులు దుర్మరణం చెందిన విషాద ఘటనపై గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దుర్ఘటన విషయం తెలిసిన వెంటనే డిప్యూటీ మేయర్ మృతుల కుటుంబ సభ్యులతో ఫోన్ ద్వారా మాట్లాడి వారి ఆవేదనను అర్థం చేసుకొని పరామర్శించారు. ప్రమాదానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకుని, ప్రభుత్వం బాధిత కుటుంబాల పక్షాన నిలిచి అవసరమైన అన్ని రకాల సహాయం అందిస్తుందని భరోసా ఇచ్చారు. డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ"ఈ విషాద సమయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి కుటుంబానికీ రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. అలాగే సౌదీ అరేబియాలో ఉన్న అధికారులతో సమన్వయం చేసేందుకు ప్రత్యేక అధికార ప్రతినిధులను పంపింది. కేంద్రం, సౌదీ ప్రభుత్వాలతో సమన్వయం చేస్తూ మృతుల పార్థివ దేహాలను తొందరగా స్వదేశానికి రప్పించేందుకు ప్రత్యేక చర్యలు వేగవంతం చేస్తున్నారు. బాధిత కుటుంబాలకు అవసరమైన అన్ని విధాల సహాయం అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది" అని తెలిపారు. సౌదీ ప్రమాదంలో విద్యానగర్ వాసుల మరణం నగరాన్ని విషాదంలో ముంచేసిందని డిప్యూటీ మేయర్ పేర్కొంటూ, బాధిత కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

### అయ్యప్ప స్వామి ఆలయంలో

# అన్నదాన మహోత్సవం ప్రారంభం



**జవహర్ నగర్, నవంబర్ 17: (జనంసాక్షి) :** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అయ్యప్ప స్వామి ఆలయంలో భక్తి పరవశంలో అన్నదాన కార్యక్రమం శుభారంభం అయింది. ఆలయ ప్రాంగణం భక్తులతో కళకళలాడగా సేవా వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ, భక్తుల సేవే పరమ ధర్మం. అన్నదానం మహాదానం. అయ్యప్ప స్వామి ఆశీస్సులతో భక్తులకు శ్రద్ధ, ప్రేమతో అన్న ప్రసాదం అందించడం మా భాగ్యం అని తెలిపారు. ఈరోజు ప్రారంభమైన ఈ సేవా కార్యక్రమం డిసెంబర్ 31 వరకు అయ్యప్ప స్వామి గుడిలో ప్రతిరోజూ భక్తులకు అన్నదానం కార్యక్రమం ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ జబల్పూర్ నవీన్, వైస్ ప్రెసిడెంట్ దేవేందర్ రెడ్డి, ట్రెజరర్ చెన్నారెడ్డి, సభ్యులు సుధాకర్ గౌడ్, శ్రీమన్నారాయణ గుప్తా, నారిశెట్టి కిరణ్, సంతోష్ గుప్తా, శ్రీనాథ్ గుప్తా, ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి, విజయ్, మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతకు ప్రభుత్వం కృషి

### మార్కెట్ కమిటీ డైరెక్టర్ త్రిప్పిశెట్టి కరుణాకర్



**కేశంపేట, నవంబర్ 17 (జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారతకు కృషి చేస్తుందని మార్కెట్ కమిటీ డైరెక్టర్ త్రిప్పిశెట్టి కరుణాకర్ అన్నారు. మండల పరిధిలోని కొండారెడ్డి పల్లి గ్రామంలో పెబ్బే గాయత్రి , జహరాబీ లకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్లకు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి కరుణాకర్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అర్హులైన నిరుపేదలందరికీ సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఇండ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి సొంతింటి కలను సాకారం చేస్తుందన్నారు. అనంతరం లబ్ధిదారులు సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, స్థానిక కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి స్వరూప్ కుమార్, కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు త్రిప్పిశెట్టి సుదర్శన్, నాయకులు, పల్లె బాలేశ్వర్ , మాజీ ఉపసర్పంచ్ శివకుమార్, ఏర్పుల లింగం , వట్టెల లింగం , మల్లేష్ గౌడ్, మల్లేష్, తుమ్మల గోపాల్ పాల్గొన్నారు.

## నందీశ్వరాలయంలో అన్నాభిషేకం



**యాచారం, నవంబర్ 17 (జనంసాక్షి):** కార్తీకమాసం చివరి సోమవారం పురస్కరించుకొని యాచారం మండల పరిధిలోని నంది వనపర్తి నందీశ్వరా లయంలో ఘనంగా అన్నాభిషేకం , అర్చన,ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి వివిధ గ్రామాల నుండి భక్తులు విచ్చేసి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు అన్నప్రసాదాలు అందజేశారు.

## కుట్టు మిషన్ లక్కీ డ్రాలో పాల్గొన్న

## రజిత పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్ నవంబర్ 17 (జనంసాక్షి):** ఉప్పల్ విజయపురి కాలనీలో లావణ్య ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో కుట్టు మిషన్ శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లు అలాగే లక్కీ డ్రా లో విజేతలు కుట్టు మిషన్లు పంపిణీ చేసిన ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి. రజిత పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మహిళల కోసం అనేక పథకాలను అమలు చేస్తోంది.ఇందులో ముఖ్యమైనవి, ఉచిత బస్సు ప్రయాణం ,మహాలక్ష్మి పథకం కింద 500 రూపాయలు కే గ్యాస్ సిలిండర్ అందించే పథకం, చిన్న వ్యాపారాలు చేసే మహిళా పారిశ్రామికవేత్తలకు వడ్డీలేని రుణాలను అందించే ఉద్యోగిని పథకం వంటివి. అలాగే, మహిళా సాధికారత కోసం అనేక కార్యక్రమాలను చేపడుతోంది. మహిళలు అన్ని రంగాలలో రానివాళ్ళని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో లావణ్య ఫౌండేషన్ ఫౌండర్ లావణ్య , ఉప్పల్ ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు అమరేశ్వరి , టీచర్స్ వాణి , మాధురి, సంధ్య విజయపురి కాలనీ అధ్యక్షుడు లింగారెడ్డి , సల్ల ప్రభాకర్ రెడ్డి, సుంకు శేఖర్ రెడ్డి, రాములు,బొడిగె మల్లేష్, పాల్గొన్నారు.



# భారతీయ వారసత్వ పరిరక్షణలో యువత కీలకం

### న్యూఢిల్లీ ఇంటెక్ చైర్మన్ అశోక్ సింగ్ ఠాగూర్



**మొయినాబాద్ నవంబర్ 17 (జనంసాక్షి) :** భారతీయ వారసత్వ పరిరక్షణలో యువత పాత్ర ఎంతో కీలకమైందని న్యూఢిల్లీ ఇంటెక్ చైర్మన్ అశోక్ సింగ్ ఠాగూర్ అన్నారు. మొయినాబాద్ మండల పరిధిలోని అమ్డాపూర్ చౌరస్తా లోగల జేబీఆర్ ఆర్కిటెక్చర్ కళాశాలలో ఇండియన్ నేషనల్ ట్రస్ట్ ఫర్ ఆర్ట్ అండ్ కల్చరల్ హెరిటేజ్ ఇంటర్ చాప్టర్ 2025 ట్రెజరీ ఫస్ట్ స్ప్రేరింగ్ ఫ్యూచర్ అని దీంతో నిర్వహించిన కార్యక్రమాన్ని జేబీఆర్ ఆర్కిటెక్చర్ కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ గాయత్రి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన న్యూఢిల్లీ ఇంటెక్ చైర్మన్ అశోక్ సింగ్ ఠాగూర్ పాల్గొని ఆయన మాట్లాడుతూ.. యువత ఎంతో కీలకమని ఈ కార్యక్రమం యువతకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. చరిత్ర అధ్యయనంలో న్యూ మీ మ్యాటిక్స్ ప్రాధాన్యం ఎంతో సంతరించుకుంటుందని సూచించారు. నాగరికతల సాంస్కృతి ఆర్థిక వ్యవస్థ సామాజిక నిర్మాణం పరిపాలన పొందిన జీవితం వంటి అంశాలపై అనేక కీలక సమాచారాన్ని అందిస్తాయని పేర్కొన్నారు. సాహిత్యం పురావస్తు ఆధారాలకు ఇవి పరిపూర్ణక రమని తెలిపారు. భారత కథల వారసత్వం తరం నుంచి తరానికి అందించడానికి యువత కృషి చేయవలసిన అవసరం ఉందని తెలంగాణ స్టేట్ జ్యుడిషినల్ అకాడమీ మాజీ డైరెక్టర్ డాక్టర్ మంగారి రాజేందర్ అన్నారు. భారతదేశంలోని కథల సంపన్నమైన వారసత్వాన్ని క్లుప్తంగా వివరించారు. తాతలు భామలు, మనవరాళ్లకు చెప్పే కథలు సమాజ ఆచారాలు భావాలు జీవన విధానాలు వంటి అంశాలను అద్భుతంగా ప్రతిభంబిస్తాయని సూచించారు. ప్రాంతీయ పురావస్తు సమాజ సాంస్కృతిక వారసత్వ పరిరక్షణపై దృష్టి సారించిన సమగ్ర వార్షిక కార్యచరణ ప్రణాళికను రంగారెడ్డి జిల్లా యాక్షన్ ప్లాన్ తో ముందుకెళ్తున్నామని ఇంటెక్ రంగారెడ్డి జిల్లా చాప్టర్ స్థాపక కన్వీనర్ ప్రొఫెసర్ ఆర్జే గాయత్రి తెలిపారు. ప్రణాళికలో భాగంగా హెరిటేజ్ వాకులు ఫీల్డ్ ఎక్స్ప్లో రేషన్ విద్యార్థి హెరిటేజ్ క్లబ్బులు యువత భాగ్యసామ్యం డిజిటల్ డాక్యుమెంటేషన్ కార్యక్రమాలు కమ్యూనిటీ అవగాహన స్థానిక చరిత్ర పరిశోధన ఉంటాయన్నారు. రాష్ట్రాల మధ్య వారసత్వ సహకార విస్తరణ చేయడానికి తోడ్పడుతుందని తెలిపారు. ఇంటెక్ మాజీ గవర్నింగ్ కౌన్సిల్ సభ్యుడు ఆర్. వేదకుమార్ మణికొండ మాట్లాడుతూ.. తెలంగాణ ఆంధ్రప్రదేశ్ మహారాష్ట్ర ఈ రాష్ట్రాలలో విస్తరించాలని ప్రతిపాదన చేశారని సూచించారు. తద్వారా పురావస్తు పరిశోధనలు చరిత్రక ఆధారాలు అధ్యయనం వారసత్వ డాక్యుమెంటేషన్ సంయుక్త పరిరక్షణ సమన్వయం సాధించవచ్చునని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంటెక్ తెలంగాణ కన్వీనర్ సజ్జాక్ సాహిత్, ప్రొఫెసర్ అర్జున్ రావు కుతాడి, చాప్టర్ కో కన్వీనర్ ఆర్.జి.సునీల్ కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు

## అందించడమే ప్రభుత్వ ధ్యేయం

### మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్



**శామీర్ పేట్ (జనంసాక్షి):** కేశవరంలో లబ్దిదారురాలు దేవిరాల వీర నారాయణమ్మకి మంజూరు అయిన ఇందిరమ్మ ఇళ్ళు పూర్తి కావడంతో సోమవారం గృహప్రవేశ కార్యక్రమంలో మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశాలతో పేదవారి కళ్ళల్లో ఆనందం చూస్తున్నామని మేడ్చల్ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్ కృషితో ఈ రోజు గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే పేదల ప్రభుత్వం అని, ఇందిరమ్మ కన్న కలలను రేవంత్ ప్రభుత్వం సాకారం చేస్తుందని సంక్షేమ పథకాల అమలు కేవలం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు మొహమ్మద్ యూసుఫ్, కాంగ్రెస్ నాయకులు కొమురయ్య వెంకటేష్, గుడిసె గణేష్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## తాండూరు రూరల్ సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి

**తాండూరు నవంబర్ 17 (జనంసాక్షి):** తాండూరు రూరల్ సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు. గతంలో తాండూరులో పని చేస్తున్న సిఐ నగేష్ బది లీపై వెళ్లడంతో నూతనంగా ప్రవీణ్ కుమార్ రెడ్డి చార్జి తీసుకొని పదవిలో చేరారు . ఈ సందర్భంగా కొత్తగా చార్జ్ తీసుకున్న ప్రవీణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని తెలిపారు.అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టిసారిస్తామన్నారు. మట్కా, పేకాట, ఇసుక అక్రమ రవాణాకు సంబంధించి ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడే ప్రసక్తేలేదన్నారు.



## నేడు బొంరాస్ పేట ప్రభుత్వ

## ఆసుపత్రిలో ఉచిత కంటి వైద్య శిబిరం

### మండల వైద్యాధికారి హేమంత్ కుమార్



**బొంరాస్ పేట,నవంబర్ 17 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా అంధత్వ నివారణ సంస్థ,డిఆర్డిఏ,సేర్ప్,డిఎంహెచ్వో సంయుక్త ఆధ్వర్యంలో హైదరా బాదులోని శంకర కంటి ఆసుపత్రి వారు మంగళవారం ఉదయము 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరుగు తుందని మండల వైద్యాధికారి హేమంత్ కుమార్ తెలిపారు.కంటి సమస్యతో బాధపడుతున్న మండల పరిధిలోని ప్రజలు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శస్త్ర చికిత్స అవసరమైన వారిని హైదరాబాద్ తీసుకెళ్లి ఆపరేషన్ చేసి తిరిగి మండల కేంద్రానికి తిరిగి చేర్చడం జరుగుతుందన్నారు.

## ప్రారంభం కానున్న నూతన మణికొండ

## మున్సిపాలిటీ భవనంకు ఎమ్మెల్యే సందర్శన

**రాజేంద్రనగర్, నవంబర్ 17 (జనంసాక్షి):** మణికొండ మున్సిపాలిటీలో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తూ, మొత్తం రూ.121.50 కోట్ల వ్యయంతో చేపట్టిన పలు పనులను ఈ నెల 19వ తేదీన ఘనంగా ప్రారంభం కానున్నాయి. అభివృద్ధి పనుల్లో భాగంగా రూ.18 కోట్ల వ్యయంతో నిర్మించిన ఆధునిక నూతన మున్సిపాలిటీ భవనం, రూ.100 కోట్ల పందెన్ వాగు అభివృద్ధి ప్రాజెక్టు, రూ.3.50 కోట్ల క్రికెట్ గ్రౌండ్ అభివృద్ధి పనుల రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చేతుల మీదుగా ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగ ప్రారంభోత్సవానికి సంబంధించి ఏర్పాట్లను స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాజీ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, మాజీ ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి , ఏర్పుల కుమార్, మహమ్మద్ బషీర్ లతో కలిసి ప్రత్యక్షంగా పరిశీలించారు. మున్సిపల్ కమిషనర్, అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి ఏర్పాట్లను సమీక్షించారు.



## విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం వడ్డించాలి



**మర్పల్లి నవంబర్ 17 (జనంసాక్షి):** విద్యార్థులకు ప్రభుత్వ మెనూ ప్రకారం భోజనం వడ్డించాలి మండల ప్రత్యేక అధికారి మోహన్ కృష్ణ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశాల మేరకు సోమవారం మండల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మర్పల్లి, కోట మర్పల్లి లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అక్కడ ఉన్న బియ్యం, వంటసామగ్రిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాగ్రి శుభ్రంగా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సిటీ జయరాం, మండల విద్యాధికారి అంజిలయ్య పాల్గొన్నారు.

## కాలనీ సమస్యలు పరిష్కరించాలని ప్రజావాణిలో ఫిర్యాదు



**మల్కాజిగిరి,నవంబర్17(జనంసాక్షి):** మల్కాజిగిరి సర్కిల్ మౌలాలి పరిధిలోని సుభాష్ నగర్ కాలనీ వాసులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ, ఆ కాలనీ ప్రజలు మల్కాజిగిరి డిప్యూటీ కమిషనర్ జకియా సుల్తానా మరియు జలమండలి జనరల్ మేనేజర్ జీఎం సునీల్ కుమార్ ను కలిసి ప్రజావాణిలో వినతిపత్రం అందజేసి వారి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా సుభాష్ నగర్ కాలనీ అధ్యక్షులు ఎంఏ. ఖుద్దుస్ మాట్లాడుతూ, కాలనీలో అధ్వానంగా ఉన్న భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడం లేదా కొత్త పైప్‌లైన్,సిసి రోడ్లు, వీరిదీపాలు, కాలనీలోని అంతర్గత రోడ్ల పరిస్థితి దారుణంగా ఉందని ఉందని అధికారుల దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు, తమ సమస్యలను తక్షణమే పరిగణనలోకి తీసుకుని, వీలైనంత త్వరగా వాటిని పరిష్కరించాలని డిప్యూటీ కమిషనర్ ను మరియు జలమండలి జీఎం వినతి పత్రం అందజేశామని తెలిపారు. తమ సమస్యలను విన్న సంబంధిత అధికారులు సానుకూ లంగా స్పందించినట్లు తెలిపారు.

## రాక్ యన్ రోల్ ఉమెన్స్ ఎక్స్ క్లూజివ్ స్టోర్ ను ప్రారంభించిన

### కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి

**హయత్ నగర్, నవంబర్ 17 (జనంసాక్షి):** వనస్థలిపురం రైతు బజార్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన రాక్ యన్ రోల్ ఉమెన్స్ ఎక్స్ క్లూజివ్ స్టోర్ ను హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రాంతం లో మహిళల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఇలాంటి ఫ్యాషన్ స్టోర్లు ప్రారంభం కావడం చాలా సంతోషకరమని వారు అన్నారు. మహిళలకు నాణ్యమైన దుస్తులు, తాజా ట్రెండ్స్ ఒకే చోట అందుబాటులోకి రావడం ఎంతో ఉపయుక్తమని వారు తెలిపారు. యువ వ్యాపారవేత్తలు ఇలాంటి సంస్థలను ప్రారంభించడం అభినందనీయమని, వారి వ్యాపారం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రాక్ యన్ రోల్ మేనేజింగ్ డైరెక్టర్ కె కిరణ్ గౌడ్ మాట్లాడుతూ మహిళలకు అన్ని రకాల వెరైటీల లెగ్గింగ్స్, చున్నీస్, కుర్తీస్, నైటీస్ అతి తక్కువ ధరలకు నాణ్యమైన వస్త్రాలు లభించును అని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో కుంచ సాయి కిరణ్ గౌడ్, పాండల శ్రీధర్, చేన్నారెడ్డి, బద్దం రవీందర్, విష్ణు, కాలనీవాసులు, కస్టమర్లు, పాల్గొన్నారు.



## జోనల్ కమీషనర్ కి బీజేపీ కార్పొరేటర్ల వినతి పత్రం



**హయత్ నగర్, నవంబర్ 17 (జనంసాక్షి):** ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ కార్యాలయం లో ప్రజావాణి కార్యక్రమం లో హౌస్ ట్యాక్స్ రివైజ్ పేరుతో బిల్ కలెక్టర్లు, ట్యాక్స్ ఇన్స్పెక్టర్లు ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ భయపెడుతున్నారని జిహెచ్ఎంసి ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత కేశవ్ పాటిల్ ఐఏఎస్ కి బిజెపి కార్పొరేటర్స్ వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రివైజ్ పేరుతో రెసిడెన్షియల్ హౌస్ ట్యాక్స్‌లను అవివేకంగా పెంచడం వల్ల సాధారణ కుటుంబాలు తీవ్రమైన ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. సరైన అధ్యయనం లేకుండా, స్థల పరిశీలన చేయకుండా అధిక ట్యాక్స్‌లు విధించడం ప్రజలపై భారం పెంచుతోందని వారు అన్నారు. చిన్న వ్యాపారులు ఇళ్ల వద్ద పెట్టుకునే సాధారణ బోర్డులకే కమర్షియల్ ట్యాక్స్ వేయడం పూర్తిగా అన్యాయం అని వారు తెలిపారు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా నిర్వచనాలు లేకుండా హౌస్ ట్యాక్సులు పెంచడం ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీసే చర్య అని వారు స్పష్టం చేశారు. ప్రజలలో పెరుగుతున్న అసంతృప్తి, ఉద్రిక్తతలను దృష్టిలో పెట్టుకొని, అక్రమంగా వ్యవహరిస్తున్న సిబ్బందిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. పాత రెసిడెన్షియల్ ట్యాక్సులను రివైజ్ చేయకుండా, ట్యాక్స్ విధానం పారదర్శకంగా, ప్రజలపై భారంలేకుండా అమలు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్లు కళ్లెం నవజీ వన్ రెడ్డి, కొప్పుల నరసింహారెడ్డి, మొద్దు లచ్చిరెడ్డి, చింతల అరుణ, సురేందర్ యాదవ్, నాయికోటి పవన్ కుమార్, అధికారులు పాల్గొన్నారు.

## దళారులను నమ్మి మోసపోవద్దు

### మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్



**కొడంగల్ ,నవంబర్ 17(జనంసాక్షి):** ధర దళారులను నమ్మి మోసపోవద్దని కొడంగల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్ పేర్కొన్నారు. సోమవారం కొడంగల్ మండలం అప్పాయి పల్లి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో దాన్యం విక్రయించాలి అన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్, పిఎసిఎస్ చైర్మన్ శివకుమార్ గుప్తా, మార్కెట్ కమిటీ చైర్మన్ అంబయ్య, ఏపిఎం గోపాల్,కౌన్సిలర్ శంకర్ నాయక్, కాంగ్రెస్ నాయకులు బొడ్రాయి వెంకటప్ప,కుమ్మరి శ్రీనివాస్, గోపాల్ సింగ్, కాశయ్య గౌడ్, గిరిమి కిష్టప్ప, హెూటల్ శేఖర్, అశోక్ గౌడ్, రాంజీ నాయక్, వెంకటప్ప, బస్వరాజ్, శ్రీశైలం, శ్రీను, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## హస్నాబాద్ గ్రామంలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



**కొడంగల్ నవంబర్ 17 (జనంసాక్షి):** కొడంగల్ మండలం హస్నాబాద్ గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభించారు.ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధులుగా కొడంగల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నందారం ప్రశాంత్,కొడంగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబయ్య గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ శివకుమార్ గుప్తా, జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రెటరీమల్లేశం,కౌన్సిలర్ శంకర్ నాయక్,హస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూర్పు బీములు,నాయకులు, కాంగ్రెస్ పార్టీ పెద్దలు, యువకులు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## అల్వాల్‌లో ఈ రోజు హనుమాన్ ప్రతిష్ట



**అల్వాల్, నవంబర్ 17 (జనంసాక్షి):** టెంపుల్ అల్వాల్ కళ్యాణ మండపంలో హనుమాన్ విగ్రహ ప్రతిష్ట కార్యక్ర మానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని విగ్రహ దాత జోగి రాజు తెలిపారు. ఈ రోజు సాయంత్రం ప్రతిష్ట నిర్వహిం చనున్నట్లు వెల్లడించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని హనుమంతుడి ఆశీస్సులు పొందాలని కోరారు.

## బిజెపి నాయకున్ని పరామర్శించిన మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ

**రాజేంద్రనగర్,నవంబర్17(జనంసాక్షి):** బీజేపీ సీనియర్ నాయకుడు డాక్టర్ ప్రేమ్ రాజు హైదరాబాద్ కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో, బీజెపి జాతీయ నాయకులు, హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆయన్ను సందర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వైద్యుల తో మాట్లాడి చికిత్స పురోగతిపై వివరాలు అడిగి తెలుసుకు న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి నాయకులు పరామర్శించి ధైర్యం చెప్పారు.

## కొడంగల్‌లో ప్రతిజ్ఞ దినోత్సవ వార్షికోత్సవాలు



**కొడంగల్ ,నవంబర్ 17 (జనంసాక్షి):** కొడంగల్ పట్టణ కేంద్రంలో స్వేరోస్ నెట్వర్క్ వ్యవస్థాపకులు జ్ఞానయోధ డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్‌కుమార్ గారి స్ఫూర్తితో ప్రతి సంవత్సరం నిర్వహించే ప్రతిజ్ఞ దినోత్సవ వార్షికోత్సవాలు నవంబర్ 17 నుండి 23 వరకు నిర్వహిస్తారు. వార్షికోత్సవాలలో భాగంగా మొదటి రోజు స్వేరో నాయకులు ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి అక్కడ చికిత్స పొందుతున్న రోగుల ఆరోగ్య పరిస్థితులను తెలుసుకుని వారికి పండ్లు, స్నాక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ సాకేత్ సార్, వికారాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు ముకుంద స్వేరో , కొడంగల్ నియోజకవర్గ అధ్యక్షులు కుప్పగిరి సాయిలు, కొడంగల్ నియోజకవర్గ జనరల్ సెక్రెటరీ మహిపాల్ స్వేరో,కొడంగల్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఈర్లపల్లి శ్రీనివాస్,సునీల్,శ్రీనివాస్,అశోక్ ,శ్రీనివాస్,కస్తూరిపల్లి మైముద్ ,బహుజన నాయకులు స్థానిక స్వేరో సభ్యులు పాల్గొన్నారు.

## సిపిఐ బస్సు జాతాను విజయవంతం చేయాలి

### సిపిఐ నియోజకవర్గ నాయకులు గంటి సురేష్ కుమార్

**కొడంగల్ ,నవంబర్ 17 (జనంసాక్షి):** దేశ స్వతంత్ర్యం కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం భారత కమ్యూనిస్టు పార్టీ నిర్వహించిన పోరాటాలను, త్యాగాలను నేటి యువ తరానికి గుర్తు చేయడం కోసం ఈనెల గద్వాల జిల్లా కేంద్రం లొ ప్రారంభమైన బస్సుజాత మంగళవారం ఉదయం 10 గంటలకు వికారాబాద్ జిల్లా కేంద్రానికి చేరుకుంటుందని పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు చేరుకొని విజయవంతం చేయాలని సిపిఐ నాయకులు గంటి సురేష్ కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం కొడంగల్ పట్టణ కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కార్మిక, విద్యార్థి, రైతు, మహిళ, వ్యవసాయ కార్మిక, యువజన తదితర అనేక ప్రజా సంఘాలను నిర్మించి ఆయా వర్గాల సమస్యల పరిష్కారం కోసం సీపీఐ రాజీలేని పోరాటాలు నిర్వహించిందని తెలిపారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో నాలుగున్నర వేల మంది ప్రాణ త్యాగాలతో 3 వేల గ్రామాల్లో భూస్వాముల, దొరల ఆగడాల నుండి ప్రజలకు విముక్తి కల్పించి భూమిలేని నిరుపేదలకు 10 లక్షల ఎకరాల భూమిని పంచిన మహెూత్తర చరిత్ర కలిగిన పార్టీ అని గుర్తు చేశారు. 100 సంవత్సరాల ముగింపు ఉత్సవాల సందర్భంగా డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభలో మండల పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## జిహెచ్‌ఎంసి ట్రేడ్ యూనియన్ నగర అధ్యక్షుడు పవన్ కళ్యాణ్

### పవన్ కళ్యాణ్ ను సన్మానించిన సంఘాల నాయకులు

**హైదరాబాద్, నవంబర్ 17 :** జిహెచ్‌ఎంసి ట్రేడ్ యూనియన్ నగర అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ను పలువురు కార్మిక నాయకు లు సన్మానించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ కు శాలువా కప్పి అభినందనలు తెలిపారు. పవన్ కళ్యాణ్ మాట్లాడు తూ.. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల సమస్యల పట్ల చిత్తశుద్ధితో ఉందని, ఆటోవాలాలకు సంబంధించిన సంక్షేమం విషయంలోను కృషి చేస్తుందని తెలిపారు. తమ పరిధిలోని కార్మికుల సమస్యలతో పాటు ఆటో యూనియన్ కు సంబంధించిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. ఆటో యూనియన్ కి సంబంధించిన ఏవైనా ఇబ్బందులు తమ దృష్టికి రాగానే ముఖ్యమంత్రి వద్దకు తీసుకెళ్లి తక్షణంగా పరిష్కరించేందుకు చొరవ చూపుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ ఐఎన్టియుసి అధ్యక్షుడు ఎర్ర విజయ్ రావు, కొమ్ము రాజు, మల్లేష్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, ఖలీల్ ఆజాం భాయ్ పాల్గొన్నారు.

## పిడిఎస్‌యు - 50 ఏళ్ల విద్యార్థి పోరాట స్ఫూర్తితో ముందుకు

### జిల్లాకార్యదర్శి రాజేష్



**చేవెళ్ల, నవంబర్ 18 (జనంసాక్షి):** అర్ధశతాబ్దం నుంచి దేశవ్యాప్తంగా విద్యార్థుల గొంతుకగా నిలిచిన పిడిఎస్‌యు విద్యార్థి సమస్యల పరిష్కారానికి అచంచలంగా పోరాడుతోందని పిడిఎస్‌యు రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఖానాపురం రాజేష్ తెలిపారు. చేవెళ్ల అంబేద్కర్ భవన్‌లో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్‌యు) డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ... ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పుట్టిన పిడిఎస్‌యు నేడు డాక్టర్లు, న్యాయవాదులు, ఇంజనీర్లు, ఉపాధ్యాయులు, ప్రజా ఉద్యమ నాయకుల నుంచి రాజకీయ నాయకుల వరకూ ఎన్నో మంది నాయక త్వాన్ని తీర్చిదిద్దిన వేదికగా నిలిచిందని చెప్పారు. విద్యార్థులతో పాటు నిరుద్యోగులు, మహిళలు, రైతులు, కార్మిక ఉద్యమాలకు కూడా సంఘం అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. అనంతరం డివిజన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డివిజన్ అధ్యక్షుడిగా బొజ్జి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా మ్యాతరి అశోక్, ఉపాధ్యక్షుడిగా అజయ్, సహాయ కార్యదర్శిగా రఘుపతి, కోశాధికారిగా హరీశ్వర్ బాధ్యతలు తీసుకున్నారు. కార్యక్రమంలో జైపాల్, రాజు, సాయిరాం, టింకు తదితర పిడిఎస్‌యు నాయకులు పాల్గొన్నారు.

## శివాలయాలలో ఘనంగా కార్తీక మాసం పూజలు

**శామీర్ పేట (జనంసాక్షి) :** ఉమ్మడి శామీర్ పేట్ మండలంలో ఘనంగా కార్తీక మాసం పూజలు నిర్వహించారు. కార్తీక మాసంలో చివరి సోమవారం పురస్కరించు కొని ఉమ్మడి శామీర్ పేట మండలంలోని శివాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం భక్తులు పెద్ద ఎత్తున శివాలయాలకు తరలి వెళ్లి ఆయా గ్రామాలలో స్వామివార్లకు అభిషేకాలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రం శామీర్ పేట లో శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి శివాలయం ఆలయంలో ప్రధాన అర్చకులు గడియారం మురళీధర్ శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారికి రుద్రాభిషేకం అర్చన మంత్రపుష్పం జరిపారు. భక్తుల గోత్ర నామా లతో అర్చన చేయగా భక్తులు స్వామివారికి పాలాభిషేకం నిర్వహించారు. భక్తులు ఉదయం నుంచి పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. రాత్రికి ఆయా గ్రామాలలోని శివా లయాల్లో కార్తీకదీపాలను వెలిగించారు. ఉమ్మడి శామీర్ పేట మండలం లోని దేవరయాంల్, అలియాబాద్, తుర్కపల్లి, మజీద్ పూర్, లాల్ గడి మలక్ పేట, జగ్గం గూడా, కొల్తూర్, కేశవరం, మూడు చింతలపల్లి, నాగిశెట్టి పల్లి, లక్ష్మాపూర్, ఉద్దమర్రి, పొన్నాల, బొమ్మ రాశి పేట తదితర గ్రామాలలో శివాలయాలకు భక్తులు పెద్ద ఎత్తున తరలివెళ్లి పూజలు చేశారు.



## క్రీడలతో మానసిక ఉల్లాసం

**ఇబ్రహీంపట్నం, నవంబర్ 17 (జనంసాక్షి):** ఒకప్పుడు బాల్యమంటే చిన్నా రు లు ఆటపాటలతో గడిపేవారు. కానీ ఇప్పుడు ఎంతసేపు చదువులు ట్యూషన్ల పేరుతోనే సరిపెడుతున్నారు తల్లిదండ్రులు. చిన్నారులకు శారీరక శ్రమ లేకపోవడంతో పలు అనారోగ్య సమస్యల బారిన పడుతున్నారు. అందుకే పిల్లలకు ఫిట్నెస్ పెంపొందించడం కోసం నగరాల్లో పలు రకాల ప్లేస్‌లు అందుబాటులోకి వస్తున్నాయి. బీ ఎన్ రెడ్డి నగర్ నగరంలో ఉన్నటువంటి ఈ ప్లే జోన్ కు నిత్యం ఎంతో మంది వస్తున్నారు. వేసవిలో యువత ఆడుకోవడానికి ఈ ప్లే జోన్ ఎంతో ఉపయోగపడుతుంది. బీ ఎన్ రెడ్డి నగర్ నగరంలోని విశాల్ మార్ట్ పక్క భవనంలో వి వన్ కిడ్స్ ప్లే జోన్ పేరుతో నాలుగో ఫ్లోర్ లో ఈ ప్లే జోన్ ను ఏర్పాటు చేశారు. బీ ఎన్ రెడ్డి నగర్ లో ఇలాంటి ప్లే జోన్ లు లేకపోవడంతో పిల్లలకు ఇది ఉపయోగ పడుతుందని నిర్వాహకులు కళ్ళు విక్రమ్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ.. దీనినీ ఏర్పాటు చేసి నాలుగు రోజుకు కావస్తుం దన్నారు. అందులో చిన్నారులకు స్లైడ్స్, బల్ పూల్స్, క్లైమ్బింగ్ బాల్, రోప్ బ్రిడ్జి, బాస్కెట్ బాల్, గన్ బాల్ ఇలా పలు రకాల గేమ్స్ అందుబాటులో ఉన్నాయన్నారు. ఇందులో గంటకు ఆక్టివ్ జోన్ కు రూ.250 చార్జీ చేస్తున్నారు. అదనంగా మరో గంట ఆడుకోవాలనుకునే వారికి రూ.200 గా చార్జీ చేస్తున్నారు. పాఠశాల నుండి వచ్చే విద్యార్థులకు తక్కువ రేటుకు



ఇస్తామని అన్నారు. అలాంటి వారికి ప్రత్యేక ప్యాకేజీ కల్పిస్తున్నారు. సమయం దొరికిందంటే చాలు పిల్లలు స్మార్ట్ ఫోన్స్ ను వదలడం లేదు. ఎంతో మంది ఫోన్స్ కు అలవాటు పడుతున్నారు. అలాంటి వాటికి దూరంగా ఉండేందుకు ఈ ప్లే జోన్స్ ఎంతో దోహదపడతాయి. నగరంలో పలు రకాల ప్లే జోన్స్ ఉన్నప్పటికీ వాటితో పోల్చుకుంటే ఇది చాలా పెద్దది. ఇందులో ఎక్కడా లేనటువంటి గేమ్స్ అందుబాటులో ఉంటాయి. ఇక్కడికి వచ్చినవారు వీటిని చూసి హర్షం వ్యక్తం చేస్తున్నారు. మరిన్ని వివరాలు కోసం 91778 16575 ఈ నంబర్ కు సంప్రదించాలని ఆయన కోరారు.

## శక్తి స్వరూపిణి ప్రత్యంగిరా దేవి దయ, సనాతన ధర్మం ఆధారంగా మనం చల్లగా జీవిస్తున్నాం

### మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్



**నిజాంపేట్ నవంబర్ 17(జనంసాక్షి):** హిందువుల ప్రముఖ దేవత, వైదిక మతంలో విశేషంగా పూజింపబడే ప్రత్యంగిరా దేవి చల్లని చూపుతోను, సనాతన ధర్మం సంస్కృతి సంప్రదాయాలతోనూ మనమీనాడు సుఖంగా జీవి ంచగలుగుతున్నామని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ పేర్కొన్నారు. గత మూడు రోజులుగా ప్రగతినగర్ పట్టాభి రామాలయంలో అర్చక స్వాముల ఆధ్వర్యంలో జరుగుతున్న శ్రీ ప్రత్యంగిరా దేవి విశేష పూజలలో భాగంగా సోమవారం జరిగిన హోమం మహా పూర్ణాహుతి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన భక్తులనుద్దేశించి ప్రసంగించారు. ఉత్సవ నిర్వాహకులు, ఆలయ కమిటీ వారికి ధన్యవాదాలు తెలుపుతూ ఇటు వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు అభినందించారు. ఈ కార్యక్రమం లో అర్చకస్వాములతో పాటు ఆలయ కమిటీ చైర్మన్ చల్లా సుధీర్ రెడ్డి, కమిటీ సభ్యులు, మాజీ కార్పోరేటర్లు విజయలక్ష్మీ సుబ్బారావు, ఇంద్రజిత్ రెడ్డి, డాక్టర్ ఎమ్ఆర్ఎస్ రాజు, దాసి నాగరాజు, ప్రొ? చంద్రమౌళి, చెన్నారెడ్డి, ఆశోక్ మైలారం, రచ్చ చక్రధర్, సత్యనారాయణ సినీ హీరో సుమన్ తల్వార్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 21న ఇబ్రహీంపట్నం కు ఎమ్మెల్యే మల్ రెడ్డి,బ్రహ్మశ్రీ బి.వి.రమణ గురుస్వామి రాక

**ఇబ్రహీంపట్నం, నవంబర్ 17(జనంసాక్షి):** ఈనెల 21న ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రంలో జరగబోయే అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమంలో ప్రముఖులు స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి, రమణ గురుస్వామి పాల్గొంటారని గురుస్వామి ఈగల రాములు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 వ మెట్టు మహా పడిపూజ చందర్ నాయక్ గురుస్వామి పర్యవేక్షణలో రామచందర్ గురుస్వామి శ్యామ్ గురుస్వామి సన్నిధానం ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి అభిషేక కార్యక్రమానికి దేశవ్యాప్తంగా ప్రాచుర్య ం పొందిన గంధర్వుడు బ్రహ్మశ్రీ బి.వి. రమణ గురుస్వామి విశిష్ట ఆహ్వానితులుగా విచ్చేసి పూజా కార్యక్రమాలు జరిపిస్తారని, అదేవిధంగా ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే మాల్ రెడ్డి రంగారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని తెలిపారు. వందలాదిమంది అయ్యప్ప మాలధారణ స్వాములు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని, ఇబ్రహీంపట్నం పరిసరా ప్రాంతాల్లోని ప్రజలందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని అయ్యప్ప కృపకు పాత్రులు కావాలని కోరారు.

## పిల్లలు ఇష్టంగా విద్యను అభ్యసించడంలో ప్లే స్కూల్స్ ఎంతగానో ఉపయోగపడతాయి

### బిఆర్ఎస్ఎల్ పి, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్



**నిజాంపేట్ నవంబర్ 17(జనంసాక్షి):** కుతుబుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధి గండి మైసమ్మ చౌరస్తాలో కుకుడ ఆంజనేయులు ఆధ్వర్యంలో సోమవారం నూతనంగా ఏర్పాటు చేసిన “యూరో కిడ్స్” ప్లే స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిధులుగా బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకా నంద్ , నర్సాపూర్ శాసన సభ్యులు సునీతా లక్ష్మారెడ్డి హాజరై ప్లే స్కూల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలు ఇష్టంగా విద్యను అభ్యసించడంలో, విద్యాబోధనను ప్రారంభించడంలో ప్లే స్కూల్స్ ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. అనంతరం ఫిలాసఫీలో డాక్టరేట్ పొందిన యురో కిడ్స్ చైర్మన్ కుకుడా ఆంజనేయులుని ఎమ్మెల్యే సత్కరిం చారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు శంభీపూర్ కృష్ణ, సాయి యాద వ్, మహేందర్ యాదవ్, విష్ణువర్ధన్ రెడ్డి, నాయకులు కొల్తూరి మల్లేష్, ట్రప్స సభ్యులు రామేశ్వర్ రెడ్డి, వెంకటేష్, ఆంజనేయులు, ప్రవీణ్ రెడ్డి, వినోద్ జాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అల్వాల్‌లో ప్రజావాణి - సమస్యలపై కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్‌రెడ్డి వినతులు

**అల్వాల్, నవంబర్ 17 (జనంసాక్షి):** అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివా స్‌రెడ్డి ప్రజావాణి కార్యక్రమంలో పలు అంశాలపై వినతిపత్రాలు ఏఎంసీ హేమలత, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీకాంతి కి అందజేశారు. కొత్త చెరువు పరిసర ప్రాంతాల్లో చెట్లు గుబురుగా పెరిగిపోవడంతో పాముల బెడద రోజురోజుకు పెరిగి, స్థానికులు భయభ్రాంతులకు గురవుతున్నారని కార్పొరేటర్ వివరించారు. అలాగే ఓల్డ్ అల్వాల్ సాయిబాబా కాలనీ కమాను వద్ద గత ఐదేళ్లుగా డ్రైనేజీ వ్యవస్థ సరిగా పనిచేయకపోవడంతో మాన్‌హోల్ నుండి దుర్వాసన వ్యర్థాలు వెలువడి బాటసారులకు తీవ్రమైన ఇబ్బందులు కలుగుతున్నాయని తెలియజేశారు. ఈ సమస్యలను అత్యవసర ప్రాతిపదికన పరిష్కరించాలని అధికారులు కోరారు. తదుపరి, ఇందిరాగాంధీ విగ్రహం వద్ద జరుగుతున్న పైప్‌లైన్ పనులను కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్‌రెడ్డి డీఈ ప్రశాంతి, ఏఈ వరుణ్, దేవ్‌నాయక్, యాదగిరి గౌడ్, ప్రేమ్‌కుమార్, సాజిద్‌లతో కలిసి పరిశీలించారు. పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.